క్లుప్తంగా

8క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

కురవి: అక్రమంగా ఎనిమిది క్వింటాళ్ల నల్లబెల్లం ఒక వాహనంలో తరలిస్తుండగా ఆదివారం పట్టుకున్నట్లు సీరోలు ఎస్సై నగేష్ తెలిపారు. కర్నాటక రాష్ట్రం బీదర్ నుంచి మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రానికి వస్తున్న తవేరా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 8క్వింటాళ్ల నల్లబెల్లం లభ్యమైనట్లు ఎస్సై తెలిపారు. జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టుకుని, వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు వివరించారు.

అంబులెన్స్‌లో ప్రసవం



డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల శివారు ఇటుకబట్టీలో కూలి పనుల కోసం వచ్చిన ఓ కూలీ ఆదివారం 108 వాహనంలో ప్రసవించింది. ఒడిషా రాష్ట్రానికి చెందిన భార్యాభర్తలు రథమ్, రాడ్‌మాలీ కొంతకాలంగా గొల్లచర్ల శివారు ఇటుక బట్టీలో కూలీలుగా పని చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. ఆదివారం రాడ్‌మాలీ ప్రసవవేదనతో బాధపడుతుండగా 108కు సమాచారం అందించగా వాహనంలో డోర్నకల్ పీహెచ్‌సీకి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించి మగబిడ్డకు జన్మనిచ్చింది.

వైద్యశిబిరం

మహబూబాబాద్: ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ రాంపెల్లి విజయ్ అన్నారు. ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం సెక్రెటరీ సోమయ్య, నారాయణ, జనార్దన్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చెత్త ట్రాక్టర్ తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

మరిపెడ రూరల్: మండలంలోని భూక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలో గృహాల మధ్య గత నెల రోజులుగా సేకరించిన చెత్తతో నిండిన జీపీ ట్రాక్టర్‌ను తీయకుండా అక్కడే ఉంచారు. స్థానికుల అభ్యర్థన మేరకు 'నెల రోజులుగా కదలని చెత్త ట్రాక్టర్' కథనం శనివారం 'సాక్షి'తో ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సిబ్బంది ద్వారా గృహాల మధ్య ఉన్న చెత్త ట్రాక్టర్‌ను ఆదివారం తొలగించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



మహబూబాబాద్ అర్బన్: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని తపాలా కార్యాలయ అసిస్టెంట్ సూపరింటెండెంట్ నహిమోద్దీన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం పోస్టల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో కురవి, వరంగల్ హెడ్ పోస్టాఫీసు జట్లు పోటీపడగా వరంగల్ జట్టు విజేతగా నిలిచింది. కార్యక్రమంలో ఉద్యోగులు వాసం అనిల్, పెండ్ర రామచంద్రు, కోట సుధాకర్, ప్రభాకర్, సురేష్, భరత్, మురళీకృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

జవాన్ విగ్రహావిష్కరణ



గూడూరు: మండలంలోని ఊట్ల గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాను లింగాల వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే మురళీనాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీరజవాన్ తండ్రి లింగాల చంద్రయ్య, లక్ష్మీబాయి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, గంగయ్య, సూరయ్య, శ్రీనివాస్, తెలంగాణ సాంస్కృతిక సేన మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కోరం భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

గంపల ఊరేగింపు

బయ్యారం: బయ్యారం సమీపంలోని పెద్దగట్టు లింగమంతులస్వామి జాతర సందర్భంగా ఆదివారం రాత్రి బయ్యారంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గంపల ఊరేగింపు నిర్వహించారు. బయ్యారం, జగ్గుతండా గ్రామాల్లోని పలు వీధుల గుండా కొనసాగిన గంపల ఊరేగింపు, గజ్జెల లాగుల సవ్వడి నడుమ ఘనంగా కొనసాగింది.

పీహెచ్‌సీకి మోక్షం ఎప్పుడో?

- పేదలకు అందని ప్రభుత్వ వైద్యం
- పట్టించుకోని అధికారులు

నర్సింహులపేట: మండల కేంద్రంలో పీహెచ్‌సీ (ప్రాథమిక అరోగ్య కేంద్రం) ఏర్పాటుకు మండల ప్రజలు ఏన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్నారు. ఎక్కువగా గిరిజనులు, పేద ప్రజలు ఉన్నారు. మండలంలో సుమారుగా 40వేల జనాభా కలదు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ వైద్యం అందించడానికి గత ప్రభుత్వంలో మంజూరు కావడంతో 2023 అక్టోబర్ 1వ తేదీన సుమారుగా రూ.1.43కోట్ల నిధులతో అప్పటి ఎమ్మెల్యే మండల కేంద్రంలో శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం మారడంతో అరోగ్య కేంద్రం ఏర్పాటుకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు. మండలంలో 22 గ్రామ పంచాయతీల్లో 12 గ్రామ పంచాయతీలు గిరిజన తండాలు మాత్రమే ఉన్నాయి. ఉమ్మడి మండలంలో దంతాలపల్లిలో ఆరోగ్య కేంద్రం ఉంది. మండల కేంద్రంలో ఉండాలని ఏన్నో ఏళ్ల నుంచి ప్రజలు అధికారునులను, నాయకులకు వినతిపత్రాలు ఇచ్చిన ఫలితం శూన్యం. ప్రభుత్వం వైద్య కావాలంటే 28 కిలోమీటర్ల దూరంలోని మహబూబాబాద్, 23 కిలోమీటర్ల దూరంలోని తొర్రూరుకు వెళ్లాల్సిందే. దూర ప్రాంతాలకు వెళ్లని పేద ప్రజలు స్థానికంగా ప్రైవేట్ వైద్యంను ఆశ్రయిస్తున్నారు. 10 సంవత్సరాల నుంచి మండల కేంద్రంలో పీహెచ్‌సీ కావాలని ప్రజలు కోరుతున్నా, ప్రభుత్వాలు, అధికారులు మారుతున్న ప్రజల కల నేరవేరడం లేదు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మండలంలోని ఆరోగ్య కేంద్రం

మౌలిక వసతులు లేక ఇబ్బందులు

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని కాలనీలతోపాటు మంద కొమురమ్మనగర్, దివ్యాంగుల కాలనీల్లో సీసీ రోడ్లు, తాగునీరు, విద్యుత్, సైడ్ డ్రెయినేజీ వసతులను కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ గుగ్గిళ్ల పీరయ్య అన్నారు. ఈసందర్భంగా మంద కొమురమ్మనగర్‌కు వచ్చిన ఎమ్మెల్యే మురళీనాయక్‌కు ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా పీరయ్య మాట్లాడుతూ.. పన్నెండేళ్లుగా కాలనీలో పేద ప్రజలు ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని, వారు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేదలు నిర్మించుకున్న ఇళ్లకు ఇంటి నంబర్లు, పట్టాలు ఇప్పించాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను తప్పకుండా అందేలా చూస్తామని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. కాలనీలో ఏర్పాటు చేసిన రజియా వాటర్ ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్, కందిపాటి భిక్షపతి, కత్తుల రేణుక, పోలెపాక ప్రవీణ్, ఎండీ.పాషా, రజియా, చెలగొల వెంకన్న, గుగులోత్ వెంకట్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

బైక్‌ను ఢీకొన్న కారు.. ముగ్గురికి తీవ్రగాయాలు

కురవి: ద్విచక్రవాహనాన్ని వెనుక నుంచి వస్తున్న కారు ఢీకొన్న సంఘటన శనివారం రాత్రి కురవిలో చోటుచేసుకోగా ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కురవికి చెందిన కొండ లింగన్న, అతని భార్య జ్యోతి ఇద్దరు బైక్‌పై కురవి నుంచి మహబూబాబాద్‌కు శనివారం రాత్రి వెళ్తున్నారు. జ్యోతి మహబూబాబాద్‌లోని మెడికల్ కాలేజీలో ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం చేస్తోంది. విధులకు హాజరయ్యేందుకు వెళ్తోంది. ఈ క్రమంలో సీరోలు నుంచి లోకేష్ అనే వ్యక్తి కారులో కురవి మీదుగా మానుకోటకు వెళ్తున్నాడు. 365 జాతీయ రహదారిపై కురవి పెట్రోల్ బంక్ దాటిన తర్వాత ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్‌పై వెళ్తున్న లింగన్న, భార్య జ్యోతికి తీవ్రగాయాలయ్యాయి. కారును నడుపుతున్న లోకేష్‌కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. 108 అంబులెన్స్‌లో మహబూబాబాద్‌లోని జనరల్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రగాయాలైన భార్యభర్తలు ఇద్దరు అక్కడి నుంచి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు సంఘటనపై ఫిర్యాదు చేయలేదని ఏఎస్సై వెంకన్న ఆదివారం తెలిపారు.

ఆర్‌ఎంపీలపై కేసులు ఎత్తివేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కురవి: శిక్షణ పొందిన 13వేల మంది పారా మెడిక్స్‌కు వెంటనే సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఆర్‌ఎంపీ, పీఎంపీలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఉమ్మడి వరంగల్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిట్టల నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం కురవి, సీరోలు మండలాల సంఘం సమీక్షా సమావేశం నిర్వహించారు. క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్‌ఎంపీ, పీఎంపీలపై టీజీఎంసీ అధికారుల దాడులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 13వేల మంది పారామెడిక్స్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఇచ్చి, మిగిలిన వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. నేడు హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం, పార్టీ కార్యదర్శి అవిరె మోహన్‌రావు, వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి వెంకటాచారి, సంఘం కురవి మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.సురేందర్, శ్రీశైలం, ఉపాధ్యక్షుడు పోతుగంటి శ్రీనివాసాచారి, ఆకోజు శ్రీనివాస్, గోపి, యాకూబ్, మహేష్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కురవి: యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని విశ్వం జీవిత పాఠశాల(యూనివర్సల్ లైఫ్ స్కూల్) వ్యవస్థాపకుడు మాస్టర్ విశ్వం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 'కాంతిదర్శనం -ఆధ్యాత్మిక జీవనం' ప్రచారంలో భాగంగా ఒక రోజు యోగా కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ చేశారు. యోగా అభ్యసనాలతోపాటు ఆధ్యాత్మిక ప్రవచనాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగాతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. ఆధ్యాత్మికతను పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చిన్నం గణేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

దాచుకున్న డబ్బులు ఇవ్వకపోవడం దారుణం

మహబూబాబాద్: రిటైర్మెంట్ పెన్షరీ బెనిఫిట్స్ ఏడాదిగా విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల పెన్షరీ బెనిఫిట్స్ రాని ఉద్యోగుల కార్యాచరణ కమిటీ కన్వీనర్లు రిటైర్డ్ హెచ్‌ఎం గుగులోత్ కిషన్ నాయక్, రిటైర్డ్ సీఐ అంబటి రవీందర్ డిమాండ్ చేశారు. కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్ క్లబ్ ఆవరణలో బెనిఫిట్స్ రాని ఉద్యోగులు నిరసన తెలుపగా వారి తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024మార్చి నుంచి 2025వరకు దాదాపు ఏడాది పూర్తి అయినా నేటికి బెనిఫిట్స్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాట్యుటీ, జీపీఎఫ్, మెడికల్ సరెండర్ బిల్లులు రాక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ చేసి దాచుకున్న డబ్బులు ఇవ్వడంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్య, సంఘం నాయకులు నారాయణ, శంకర్, వీరస్వామి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కిషన్‌నాయక్, రవీందర్

నూతన కమిటీ ఎన్నిక

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామ యాదవ సంఘం పెద్దగొల్లగా చిన్నబోయిన వీరస్వామి ఎన్నికయ్యాడు. ఉయ్యాలవాడ గ్రామంలో ఆదివారం నిర్వహించిన యాదవ సంఘం సమావేశంలో పెద్దగొల్లగా చిన్నబోయిన వీరస్వామి, సారెగొల్లగా బసనబోయిన సీతారాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామానికి చెందిన సుమారు 170 యాదవ కుటుంబాల ప్రతినిధులు పాల్గొన్న ఎన్నికల్లో గొల్లపెద్ద, సారెగొల్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని యాదవ సంఘం ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సరికాదు

- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం: ఎమ్మెల్యే మురళీనాయక్‌పై, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ లేనిపోని విమర్శలు చేయడం సరికాదని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రూనాయక్ అన్నారు. ఆదివారం కేసముద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మానుకోటలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ భారీ ర్యాలీతో వెళ్లి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడాన్ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలని శంకర్‌నాయక్ వ్యాఖ్యానించడం విడ్డూరంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, బండారు వెంకన్న, పోలెపాక నాగరాజు, భుక్య వెంకన్న, చిదురాల వసంతరావు, ఎండి.అయూబ్‌ఖాన్, దామరకొండ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

శంకర్‌నాయక్ రాజకీయ సన్యాసం చేయాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో గల సంత్ సేవాలాల్ గుడి, స్థలంపై మాట మార్చిన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రాజకీయ సన్యాసం చేయాలని మాజీ సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ గుడి అభివృద్ధి పేరా అసైన్డ్ భూమిని రైతు కొమురమల్లు నుంచి లాక్కుని ఇప్పుడు సొంత భూమి అని చెప్పడం హాస్యాస్పదమన్నారు. సేవాలాల్ గుడి, స్థల వివాదంపై ప్రభుత్వం, ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, ఆబోతు అశోక్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంజీవరెడ్డి

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పెద్దవంగర: గ్రామ దేవతల ఒడిలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో దుర్గమాత వేడుకలు ఘనంగా చేపట్టారు. కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి సంజయ్, నాయకులు యాదగిరి రావు, భాస్కర్ పాల్గొన్నారు.

మద్దతు ధర రూ.25వేలు చెల్లించాలి



మాట్లాడుతున్న పాపారావు

కేసముద్రం: మిర్చికి మద్దతు ధర రూ.25వేలతో నాబార్డు, మార్క్‌ఫెడ్ సంస్థల ద్వారా కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మార్తనేని పాపారావు డిమాండ్ చేశారు. ఆదివారం కేసముద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరణలు చేసి, రైతులు, కార్మికులు వ్యవసాయ కూలీలతోపాటు, అన్ని వర్గాల ప్రజలకు సమాన వాటా దక్కేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఈనెల 18న మండల కేంద్రాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, చాగంటి కిషన్, సావిత్రి, సీరుటి జలేందర్, వెంకన్న పాల్గొన్నారు.

పాకాలలో మాజీ ప్రజాప్రతినిధుల సందడి



మరిపెడ రూరల్: ఇటీవల పదవీకాలం ముగిసిన మరిపెడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు వద్దకు ఆదివారం విడిదికి వెళ్లారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, రామడుగు అచ్చుత్‌రావు, నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, గుగులోతు రవి, గుగులోతు సింధూర, నాయకులు పాల్గొన్నారు.

నాసిరకం ఇసుకతో 'మోడల్' నిర్మాణం..!

- నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్
- పట్టించుకోని అధికారులు

గార్ల: నాసిరకం ఇసుకతో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా కాంట్రాక్టర్ ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణం చేపడుతున్నా సంబంధిత హౌజింగ్ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గార్ల ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఇటీవల ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు ఇళ్ల ఈ మోడల్‌లో కట్టుకోవాలని అధికారులు చూపించేందుకు ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఇందిరమ్మ మోడల్ ఇళ్లను ప్రభుత్వం నిర్మిస్తుంది. ఇట్టి ఇళ్ల నిర్మాణం పనుల్లో కాంట్రాక్టర్ గోదావరి ఇసుక వాడకుండా, స్థానిక పాకాల ఏటిలోని మట్టి కలిసి ఉన్న నాసిరకం ఇసుక వినియోగిస్తున్నా, నిత్యం ఈ ప్రాంతంలో తిరిగే సంబంధిత మండల అధికారులు సైతం ఏమాత్రం పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇళ్ల నిర్మాణ పనుల వద్ద అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ నాసిరకం మెటీరియల్‌తో నిర్మాణ పనులు చేస్తున్నాడు. ఇప్పటికైనా సంబంధిత హౌజింగ్ ఏఈ స్పందించి ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేశారు. ఇట్టి విషయంపై హౌజింగ్ ఏఈ జగదీష్‌ను 'సాక్షి' వివరణ కోరగా ఇక నుంచి ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణంలో గోదావరి ఇసుక వాడేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.



ఎంపీడీఓ కార్యాలయం పక్కన నాసిరకం ఇసుక

సేవాలాల్ మార్గం అనుసరణీయం



సోమ్లతండాలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను మండలంలోని సోమ్లు తండ, బిచ్య తండాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సేవాలాల్ చిత్రపటం వద్ద పూజలు చేసి, భోగ్ భండారో సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన జాతిని జాగృత పరచిన సేవాలాల్ మహరాజ్ ఆదర్శనీయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో భూక్య దళ్ సింగ్, హట్యానాయక్, రాంచందర్, బాలాజీ, విష్ణు, కోబల్ సింగ్, వెంకన్న, అమర్ సింగ్, నారాయణ్ సింగ్, లకావత్ పద్మబాయి, దేవి, రాందాస్, రాంధన్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నెహ్రూసెంటర్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తోపాటు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల నాయకులు డోలి సత్యనారాయణ, మురళీధర్‌స్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీ కులాల రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించాలని, రిజర్వేషన్ల ప్రక్రియపై అన్నిపార్టీలు ఏకాభిప్రాయానికి రావాలన్నారు. కులగణనలో అన్నికులాలను సర్వే చేపట్టాలని, రానున్న శాసన సభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మైస నాగయ్య, నాసర్, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు బరాబర్ 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని, విద్యా, ఉద్యోగాల్లో ఉన్న విధంగా ఏబీసీడీ వర్గీకరణ చేసి అన్ని తరగతుల వారికి పోటీ అవకాశం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఆదివారం మండలంలోని గుండెపుడి గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశం అల్లి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో వీరయ్య మాట్లాడారు. రాష్ట్రంలో 50 శాతంపైగా ఉన్న బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను ప్రకటించిందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, బోడపట్ల రాజశేఖర్, షేక్ షరీఫ్, నారాయణ, ఉప్పలయ్య, సురేష్, మహేష్, ప్రమీల, విజయ, ప్రియాంక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



మాట్లాడుతున్న మహేష్‌కుమార్

గార్ల: పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.7కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ మండల కార్యదర్శి ఎం.మహేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఆదివారం స్థానిక ఎన్డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి డిగ్రీ, పీజీ, బీటెక్, బీఫార్మసీ కోర్సులు చేస్తున్నారని, కళాశాలలకు బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో చదువులు పూర్తయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కళాశాలల యాజమాన్యాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని, లేనిఎడల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పవన్, అరుణ్, ఆకాష్, పృథ్వీ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు

తొర్రూరు రూరల్: మండలంలోని కంఠాయాపాలెం గ్రామంలోని ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన ఓ బాలికను అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు తరుచూ వేధింపులకు గురిచేసి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. దీంతో బాధిత మైనర్ బాలిక తల్లింద్రుడుల ఫిర్యాదు మేరకు సంబంధిత యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

హామీలు విస్మరించిన పాలకులు

గార్ల: ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి ఎం.వీరభద్రం పిలుపునిచ్చారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ న్యూడెమోక్రసీ పార్టీ ఈనెల 20న చేపట్టిన చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్లతో గ్రామగ్రామాన విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, రామకృష్ణ, బజారయ్య పాల్గొన్నారు.

హాదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

నేటినుంచి ఏకనామ సప్తాహం

గార్ల: గార్లలోని సాయిబాబా మందిరంలో నేటి నుండి ఈనెల 24 వరకు వారం రోజులపాటు 'హరే రామ హరేకృష్ణ' ఏకనామ సప్తాహం భజనా కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీరామనామ భజన మండలి బృందం సభ్యుడు జక్కుల పాండురంగారావు ఆదివారం తెలిపారు.

రేషన్ బియ్యం స్వాధీనం

పాలకుర్తి : మండలంలోని గూడూరులో మహ్మద్‌వలిబాషాకు చెందిన 34 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేశామని ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున వలికి చెందిన అద్దె ఇంట్లో రేషన్ బియ్యం ఉన్నట్లు సమాచారం అందడంతో వెళ్లి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.